GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 374 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : సెప్టెంబర్-10-2024 | పేజీలు : 3

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

# దారి మళ్లిన దళిత బంధు

- పైలెట్ మండలంలో కనిపించని లబ్ది
- దుర్వినియోగంలోఅధికారులు, ప్రజాప్రతినిధుల పాత్ర

**టీ మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :**
ఎస్సీల అభ్యున్నతి కోసం బిఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకం అమలులో కొన్నిచోట్ల అవకతవకలు జరుగుతున్నట్లు అప్పట్లోనేఆరోపణలు వచ్చాయి . పలువురు ప్రజాప్రతినిధులు తమ అనుచరులు, కార్యకర్తలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వచ్చాయి. జనగామ జిల్లాలో ఎంపిక చేసిన 185 మంది లబ్ధిదారుల జాబితాలో స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య సోదరుడు, ఘన్‌పూర్ సర్పంచి సురేశ్‌కుమార్ పేరు ఉండటంఅనాడే తీవ్ర చర్చకు దారి తీసింది. . ఈ విషయమై అధికారులను అనాడే వివరణ కోరగా.. దళితబంధు పథకంలో ఎస్సీల్లో పేదలకే ఇవ్వాలనే నిబంధన లేదని, ప్రభుత్వ ఉద్యోగులు కాని 60 ఏళ్ల లోపు వారు అంతా అర్హులేనని వివరించారు.






బిఅర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టగ ప్రకటించిన చింతకాని మండలం లో అధికారుల పర్యవేక్షణ లబ్ధిదారుల అవగాహన లోపంతో ఉపయోగంలో లేకుండా పోయింది ఇదే అదునుగా కొంతమంది మధ్యవర్తులు లబ్దిదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిచే దళిత బంధు యూనిట్లను చాలావరకు అమ్మించారనిలబ్దిదారుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారులుచింతకాని మండల వ్యాప్తంగా గ్రామాల్లో టాక్ వినబడుతోంది చింతకాని మండలంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా 100 కోట్ల రూపాయల దళిత బంధు నిధులను గత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మండల పరిధిలోని 26 గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో దళిత బంధు యూనిట్లను వారికి నచ్చినట్లుగా ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

### లెక్కలు తేల్చని అధికారులు

ఎంపికైన వారికి ప్రభుత్వం అందించిన వాహనాలు యూనిట్లు వారి పేరు మీదనే ఉండేటట్లు ప్రభుత్వం నిబంధనను విధించింది. దీనికి వ్యతిరేకంగా అమ్ముకుంటే అది చట్టరీత్యా కూడా నేరం అవుతుందని తెలిసి కూడా మండల పరిధిలోని 26 గ్రామాల్లో దళిత బంధు యూనిట్ల లో భాగంగా రకరకాల వాహనాలను లబ్దిదారులు వద్ద నుండి ఇతరులు కొనుగోలు చేశారని లబ్దిదారుల్లో కొందరు ఈ యూనిట్ల ద్వారా కుటుంబ పోషణ లబ్ధి పొందుతున్నారు. మరికొందరు అత్యాశ కోసం మధ్య వర్తుల మాటలు విని లీజు పేరుతో వారికి శాంక్షన్ అయిన వాహనాలు మరొకచోట పనిచేస్తున్నట్లు అధికారులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు ప్రభుత్వా నిబంధనల ప్రకారం దళిత బంధు వాహనాలు రిజిస్ట్రేషన్ ఐదు సంవత్సరాలు పాటు లబ్దిదారులు పేరిటే ఉంటుంది రిజిస్ట్రేషన్ ను ఇతరుల పేరిట మార్చకుండా గత ప్రభుత్వం. నియమ నిబంధనలతో ఒక కోడ్ నెంబర్ ను ఆర్టీవో అధికారులకు అందజేశారు ఈ నిబంధనల ప్రకారం ఇతరుల పేరు మీద ఈ వాహనాలు మార్చడానికి ఎలాంటి అవకాశం కూడ లేదు దళిత బందు పథకం దారిమల్లి తే సహించేది లేదని ఈ మధ్యకాలంలో చింతకాని మండల పర్యటన దళిత బంధు అవగాహన సదస్సులో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను హెచ్చరించారు వారం రోజుల్లోగాదారి మల్లిన యూనిట్లు తిరిగి లబ్దిదారులకు అప్పగించేటట్లు ప్రత్యేక అధికారులు పనిచేయాలని దళిత బంధు దుర్వినియోగంలో లబ్దిదారుల పాత్ర ఎంత ఉంటుందో ప్రత్యేక అధికారుల పాత్ర కూడా అంతే కీలకమని మొదటి దశలో విజయవంతంగా పూర్తిచేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తామని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు విజిట్ చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలను సేకరించాలని ఈ పథకం కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల దగ్గర వినియోగంలో ఉన్నాయా? లేదా? అవి దారి మళ్ళించారా? అనేది గుర్తించి ఇతరులకు అమ్మే రా బదిలీ చేశారా గుర్తించాలని వాటిని వారం రోజులు లోగా గుర్తించి తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలని దళిత బంధు పథకం లో మంజూరైన యూనిట్లు అమ్మడం బదిలీ చేయడం నేరం ఈ పథకం కింద మొదటి దశ విజయవంత %శీ%గా పూర్తి చేసిన వాటిని గుర్తించి వారంలో గా రెండో దశ నిధులను లబ్ధిదారులకు విడుదల అయ్యేటట్లు చూడాలని లబ్దిదారులు స్మాల్ స్కేల్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే మండల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేయిస్తామని లబ్ధిదారులకు యూనిట్లలో వచ్చిన బర్రెలు ఆవులు ఏమయ్యా యని వాటిని ఎక్కడ అమ్ముకున్నారని జెసిబి ట్రాలీలను ఇరిగేషన్ పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖ పనులకు ఉపయోగించేటట్లు అధికారులు ఏర్పాట్లు చేయాలని అవసరమైతే అధికారులు జెసిబి యజమానులకు కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వం పనుల్లో ఉపయోగించి దళిత బందు యజమానులకు ఆర్థికంగా చేయూతను అందించాలని చింతకాని మండల వ్యాప్తంగా దళిత బంధు పథకం 100% విజయవంతం అవ్వాలని అధికారులను భట్టి విక్రమార్క కోరారు లబ్ధిదారులకు గ్రామంలో ఎన్ని దళిత బంధువు యూనిట్లు మంజూరైనవి ప్రస్తుతం వాటి పనితీరు లేదా అవి లబ్ధిదారులు అక్రమంగా ఇతరులకు అమ్ముకున్నారా అని మండల అధికారులు వివరాలు సేకరించాలని ఈ దళిత బంధు యూనిట్లను ఎవరైనా అక్రమంగా అమ్మితే అమ్మిన వారి పైన కొన్న వారి పైన చట్టపరమైన చర్యలను తీసుకోవాలని మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు దళిత బంధు పథకం కింద ఏ గ్రామానికి ఎన్ని యూనిట్లు మంజూరైనవి ఎన్ని యూనిట్లుగ్రౌండ్ అయినవి ప్రస్తుతం యూనిట్లు ఎక్కడ పనిచేస్తున్నవి విచారణ చర్యలను చేసేందుకు అధికారులు ముందుకు కదులలని దళిత బంధు పథకంలో వచ్చిన యూనిట్లు అమ్మిన వారిపై మధ్యవర్తిగా ఉండి అమ్మించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు లబ్దిదారులకు గ్రామాల్లో అధికారులు నోటీసులు కూడ జారీ చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు.



| Sl. No. | Name of the Mandal | Name of the Village | Name of the Beneficiary | Name of the Father/Husband | Cell No. |
|---|---|---|---|---|---|
| 1 | Ghanpur (Stn) | Ghanpur | Marepally Prasad | | 9573389479 |
| 2 | Ghanpur (Stn) | Ghanpur | Akarapu Ashok | Prabhakar | 9989542960 |
| 3 | Ghanpur (Stn) | Ghanpur | Gunde Mallesh | Kashaiah | 8497934777 |
| 4 | Ghanpur (Stn) | Ghanpur | Tatikonda Suresh Kumar | Venkataiah | [illegible] |
| 5 | Ghanpur (Stn) | Ghanpur | [illegible] | [illegible] | [illegible] |
| 6 | Ghanpur (Stn) | Ghanpur | Tatikonda Ramesh | Ramchander | 9979750104 |
| 7 | Ghanpur (Stn) | Shivunipally | Gurram Raju | Narsaiah | 9701951598 |
| 8 | Ghanpur (Stn) | Shivunipally | Gurram Shankar | Laxmaiah | [illegible] |
| 9 | Ghanpur (Stn) | Namiligonda | Motam Prabhakar | Upender | 9963712910 |
| 10 | Ghanpur (Stn) | Namiligonda | Gade Raju | Komuraiah | 9553867012 |

# 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోండి

- ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు తీర్పు



**టి మీడియా,సెప్టెంబర్ 9, హైదరాబాద్:**
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ తగిలింది. అనర్హతపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ సెక్రెటరీకి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందుంచాలని స్పష్టం చేసింది. నాలుగు వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే సుమోటోగా మరోసారి విచారణ చేస్తామని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ, ఇతరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఇరుపక్షాల వాదనలు గత నెల 7న పూర్తయ్యాయి. నేడు తీర్పును వెలువరిస్తూ పిటిషన్ల విచారణపై షెడ్యూల్ రిలీజ్ చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. నోటీసులు ఎప్పుడు ఇస్తారు, విచారణ ఎప్పుడు జరుపుతారు, ఎప్పటివరకు వాదనలు వినాలి, ఎప్పటిలోగా ప్రొసీడింగ్స్ పూర్తి చేయాలనే విషయాలను ప్రకటించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా షెడ్యూల్ విడుదల చేయకపోతే సుమోటోగా విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. గత ఏప్రిల్ 24న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారించింది. బీఆర్ఎస్ తరపున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద పిటిషన దాఖలు చేయగా, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరొకరు పిటిషన్ దాఖలు చేశారు.

# హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థ ప్రారంభం

- కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- సీఎం రేవంత్ రెడ్డి




**టి మీడియా,సెప్టెంబర్ 9,హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో ప్రారంభించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు స్వతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ నిర్ణయించారు. హైదరాబాద్ లో సంస్థకు ముఖ్యమంత్రి గ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, చేనేత సంఘాల నేతలు, చేనేత కుటుంబీకులు పాల్గొన్నారు. ఈ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టడం సముచితంగా ఉంటుందని, వెంటనే అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారికి ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... సమాజంలో ఆత్మగౌరవంతో బతకడానికి రైతన్న ఎంత ముఖ్యమే నేతన్న కూడా అంతే ముఖ్యం నేతన్న రుణాలు 30 కోట్ల రూపాయల మేరకు ఉన్నట్టయితే వాటిని మాఫీ చేస్తాం.రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన 63 లక్షల మంది మహిళలకు ప్రతి ఏటా ఒక్కొక్కరి రెండు మంచి డిజైన్ తో కూడిన నాణ్యమైన చీరలను అందించాలి. ఏడాదికి 1.30 కోట్ల చీరలను నేతన్నలకు ఆర్డర్ ఇస్తాం. చేనేతకు చేయూత పథకం కింద రూ.290 కోట్లు సహా నేతన్నల కోసం పెండింగ్ బిల్లులు కలిపి మొత్తంగా రూ. 335 కోట్ల విడుదల.హ్యాండ్లూమ్ టెక్నాలజీలో తెలంగాణ విద్యార్థులు చదువుకోవాలంటే బయటి రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులను గమనించి %××ు% ని హైదరాబాద్ కు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ని కలిసి కోరగా, రాజకీయాలకు అతీతంగా ఆమోదించారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించడానికి నాంపల్లిలో ఖాళీగా ఉన్న తెలుగు యూనివర్సిటీ భవనంలో ఈ సంస్థను ప్రారంభిస్తున్నాం. ఈ సంస్థలో చేరిన విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడంతోపాటు నెలకు రూ.2,500 చొప్పున స్కాలర్ షిప్ మంజూరు చేస్తున్నాం.



# బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ప్రాధాన్యత

- ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

**ఆదేశాలు**



**టీ మీడియా, సెప్టెంబర్ 9,ముంబయి :**
నాగ్‌పూర్‌లోని ప్రతిష్టాత్మకమైన మిహాన్ ప్రాజెక్ట్‌లో ప్రాజెక్టు బాధితుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, మిహాన్ పరిపాలన వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆదేశించారు. నాగ్‌పూర్‌లోని మిహాన్ ప్రాజెక్టుకు సంబంధించి సహ్యాద్రి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అధ్యక్షతన, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో సమావేశం జరిగింది. మట్టి మరియు నీటి సంరక్షణ మంత్రి సంజయ్ రాథోడ్, ఎమ్మెల్యే చంద్రశేఖర్ బవాన్‌కులే, ఆశిష్ జైస్వాల్, ముఖ్యమంత్రి అదనపు ప్రధాన కార్యదర్శి వికాస్ ఖర్గే, అడిషనల్ చీఫ్ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ సంజయ్ సేథీ, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ వల్సా నాయర్ సింగ్, డిప్యూటీ సీఎం శ్రీకర్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరదేశి తదితర ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి షిండే మాట్లాడుతూ మిహాన్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేసిన ప్లాట్‌ల అభివృద్ధి ఛార్జీలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిహాన్ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల లభ్యత కోసం మంత్రివర్గ సమావేశానికి ముందు సవరించిన పరిపాలనా ఆమోదం కోసం ప్రతిపాదనను సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. మిహాన్ ప్రాంతంలోని గ్రామ పంచాయతీ ప్రాంతంలో నిర్మించిన వాణిజ్య సముదాయాలను ఆ గ్రామ పంచాయతీలకు అప్పగించాలి, ఇది సంబంధిత గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరును అందిస్తుంది. అలాగే మిహాన్ ప్రాంతంలోని గ్రామ పంచాయతీలకు పునరావాస కాలంలో పంపిన తాగునీటి బిల్లును సంబంధిత ఏజెన్సీలు తగ్గించాలని ముఖ్యమంత్రి సూచించారు.మిహాన్ ప్రాంతంలోని మ్హాదా కాలనీ నివాసితులకు ఆ ప్రాంతం వెలుపల స్థలం ఇవ్వాలని, వారిని తరలించాలని ఉప ముఖ్యమంత్రి ఫడ్నవీస్ అన్నారు. అలాగే, మిహాన్ ప్రాజెక్టు బాధిత కుటుంబాల పునరావాసం కోసం అభివృద్ధి చేసిన ప్లాట్ల కేటాయింపు వీలైనంత త్వరగా జరగాలి. మిహాన్ ప్రాంతంలోని గ్రామ పంచాయతీలకు పన్నులు వసూలు చేసే హక్కు లేనందున ఈ గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు పొందేందుకు %వీ×ణజ% ఉపయోగించే ఫార్ములాను ఉపయోగించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు.

# బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

- తెలంగాణలోని జిల్లాల్లో అతిభారీ వర్షాలు..!



**టి మీడియా,సెప్టెంబర్ 9,హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని, ఒడిశా పూరీకి తూర్పు ఆగ్నేయ దిశలో 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య దిశగా పయనించి.. రాబోయే మూడుగంటల్లో ఒడిశా తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఒడిశా మీదుగా వెళ్తూ అదే తీవ్రతను కొనసాగిస్తూ సోమవారం అర్ధరాత్రి వరకు వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పింది. రాబోయే 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వివరించింది.

# రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి

- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ



**టీ మీడియా సెప్టెంబర్ 9,న్యూఢిల్లీ :**
ప్రపంచవ్యాప్తంగా మంకీపాక్స్ కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఆదేశాల ప్రకారం%శొ% కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర రాష్ట్రాలకు కొన్ని సూచనలను జారీ చేశారు. ఇప్పటివరకు దేశంలో మంకీపాక్స్ కేసు ఒక్కటీ నమోదు కాలేదు. కానీ ఆ వైరస్ వల్ల సంభవించే మరణాల్ని తగ్గించడానికి రాష్ట్రాలు ప్రజారోగ్య చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. మంకీపాక్స్ వ్యాధిని అరికట్టడానికి ఆరోగ్యమంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విస్తృతంగా ప్రచారం చేయాలి. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) జారీ చేసిన సిడి అలర్ట్ (కమ్యూనికేబుల్ డిసీజ్ హెచ్చరిక)పై చర్య తీసుకోవాలని అపూర్వ చంద్ర చెప్పారు. ప్రత్యేకించి రాష్ట్రంలోనూ, జిల్లాల్లోనూ ఆరోగ్య సౌకర్యాలను సీనియర్ అధికారులు సమీక్షించాలి. ఒకవేళ మంకీపాక్స్ కేసు కానీ, అనుమానిత కేసు కానీ ధృవీకరిస్తే.. తక్షణమే వారి ఆరోగ్య సదుపాయాలపై దృష్టిపెట్టాలి. ఆసుపత్రుల్లో ఐసోలేషన్ సౌకర్యాలు కల్పించాలి. మంకీపాక్స్‌కి గురైన వారిలో సగం మందికి ఐహెచ్‌వి సోకినవారేని నివేదికలున్నాయి. అందుకుతగ్గట్టుగా ప్రస్తుతం రోగి హెచ్ఐవి స్టేటస్ గురించిన సమాచారం కూడా అందుబాటులో ఉందని ఆరోగ్యమంత్రిత్వశాఖ సూచించింది.

# 5గంటల్లోగా విధులకు హాజరుకావాలి..

- **వైద్యులకు సుప్రీంకోర్టు ఆదేశం..!**



**టీ మీడియా సెప్టెంబర్ 9,న్యూఢిల్లీ :** కోల్‌కతాకు చెందిన వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు ఘటనపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీబీఐ కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించింది. అదే సమయంలో బెంగాల్ ప్రభుత్వం సైతం రిపోర్టును సైతం కోర్టుకు సమర్పించింది. వైద్యులు విధులకు హాజరుకాకపోవడంతో 23 మంది ప్రాణాలు కోల్పోయారని బెంగాల్ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు. ఆ తర్వాత సీబీఐ కొత్త స్టేటస్ రిపోర్టును సమర్పించాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం ఆదేశించింది. విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. అనంతరం విచారణ సందర్భంగా వైద్యులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. విధులకు వచ్చిన వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. అయితే, ఇంకా వైద్యులు మంగళవారం సాయంత్రం 5గంటల్లోగా విధులకు హాజరుకావాలని చెప్పింది.నిరంతరాయంగా విధులకు గైర్హాజరయితే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చని చెప్పింది. కేసు విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆర్‌జీ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ నివాసం, ఆసుపత్రికి మధ్య దూరాన్ని సీజేఐ అడిగి తెలుసుకున్నారు. దీనికి మెహతా స్పందిస్తూ సుమారు 15 నుంచి 20 నిమిషాల ప్రయాణం ఉంటుందని చెప్పారు. వైద్యురాలు మనందరికీ కూతురులాంటిదని.. ఈ కేసులో దోషులను వీలైనంత త్వరగా శిక్షించాలని సొలిసిటర్ జనరల్ కోరారు. విచారణ సందర్భంగా అసహజ మరణ రిపోర్ట్‌ను దాఖలు చేసే సమయంపై సుప్రీంకోర్టు వివరణ కోరింది. ఈ సందర్భంగా సీసీటీవీ ఫుటేజీ, సీబీఐకి అందించిన ఆధారాలపై సైతం ధర్మాసనం వివరాలు అడిగి తెలుసుకున్నది. కోల్‌కతా ప్రభుత్వం ఇచ్చిన నమూనాలను ఎయిమ్స్, ఇతర కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలకు పంపాలని సీబీఐ నిర్ణయించిందని ఎస్‌జీ మెహతా ధర్మాసనానికి తెలిపారు. పోస్టుమార్టం నివేదికపై మరో న్యాయవాది ప్రశ్నలు లేవనెత్తారు. వెజినల్ స్వాబ్ నాలుగు డిగ్రీల సెల్సియస్ వద్ద భద్రపరచాలని.. కానీ అలా చేయలేదన్నారు.పోస్టుమార్టం రిపోర్టులో ఎప్పుడు పోస్టుమార్టం చేశారన్న ప్రస్తావన లేదని సొలిసిటర్ జనరల్ చెప్పారు. అత్యాచారం, హత్య కేసులో మొదటి ఐదుగంటలు కీలకమని ఎస్‌జీ మెహతా పేర్కొన్నారు. ఘటన జరిగిన ఐదురోజుల తర్వాత విచారణ చేపట్టిన సీబీఐకి ఎన్నో సవాళ్లు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో దర్యాప్తుపై కొత్త స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని సీబీఐ కోర్టును ఆదేశించింది. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో మోహరించిన భద్రతా సిబ్బందికి సంబంధించిన సమస్యను ఎస్‌జీ తుషార్ మెహతా లేవనెత్తారు. సీఐఎస్ఎఫ్‌కు చెందిన మూడు కంపెనీలకు వసతి కల్పించాలని బెంగాల్ హోంశా సీనియర్ అధికారి, సీఐఎస్ఎఫ్ సీనియర్ అధికారిని ధర్మాసనం ఆదేశించింది. ఇవాళ రాత్రి 9 గంటలకు సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అవసరమైన అన్ని వనరులను సమకూర్చాలని స్పష్టం చేసింది. అయితే, ఐకార్డ్ లేకుండా ఎమర్జెన్సీ వార్డులోకి ప్రవేశించేందుకు ఎవరినీ అనుమతించొద్దని ఆదేశించడంతోపాటు వైద్యుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పింది. సోషల్ మీడియా నుంచి బాధితురాలి చిత్రాలన్నింటినీ వెంటనే తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# కాంగ్రెస్‌తో తేలని పొత్తు..

- **తొలి జాబితా విడుదల చేసిన ఆప్**



**టీ మీడియా సెప్టెంబర్ 9,న్యూఢిల్లీ :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య స్పష్టత రాలేదు. ఈ క్రమంలో పొత్తుపై ఆప్ కీలక ప్రకటన చేస్తూ సోమవారం సాయంత్రంలోగా కాంగ్రెస్ నుంచి ఎలాంటి ప్రతిపాదన రాకుంటే మొత్తం 90 స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా తొలి జాబితా విడుదల చేసింది. 20 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది.కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చే నెలలో జరగబోయే హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాల్లో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని ఢిల్లీ పార్టీ భావిస్తోంది. అయితే కాంగ్రెస్ ఏడింటిని మాత్రమే వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. దీంతో ఇప్పటివరకూ పొత్తు చర్చలు ఓ కొలిక్కి రాలేదు. కాంగ్రెస్‌తో పొత్తుపై చర్చలు జరుగుతున్న వేళ ఆప్ తొలి జాబితా విడుదల చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉండగా, కాంగ్రెస్‌తో పొత్తుకు సంబంధించి పార్టీ నాయకత్వం నుంచి తమకు ఇప్పటివరకూ ఎలాంటి సందేశం లేదని హర్యానా ఆప్ చీఫ్ సుశీల్ గుప్తా వెల్లడించారు. సోమవారం సాయంత్రానికి మొత్తం 90 అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను ప్రకటించేందుకు ఆప్ హరియాణ శాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కసరత్తు కొలిక్కివచ్చిందని, పార్టీ కేంద్ర నాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన అనంతరం అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని చెప్పారు. ఆప్ సన్నాహాలతో కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో చర్చల్లో ఎలాంటి పురోగతి లేదనే సంకేతాలు వెల్లడవుతున్నాయి.వచ్చే నెలలో హర్యానా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## ఎన్టిఆర్ అభిమాన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**టీ మీడియా,సెప్టెంబర్ 9,గోదావరిఖని :** జూనియర్ ఎన్.టి.ఆర్ అభిమాన సంఘం జిల్లా స్థాయి నూతన కార్యవర్గం ఎన్నిక.స్థానిక గోదావరిఖని భాస్కర్ రావు భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికలో సోమవారం ఎన్.టి.ఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షునిగా మీర్జా ఇలియాస్ బేగ్,ఉపాధ్యక్షునిగా పిడుగు రాజు,జనరల్ సెక్రటరీగా తోట కుమార్,కోశాధికారిగా మెండే అనిల్ యాదవ్, రామగుండం కార్పొరేషన్ పట్టణ నూతన అధ్యక్షుడిగా బియ్యాల మహేందర్,ఉపాధ్యక్షుడిగా కొమ్ము సతీష్,జనరల్ సెక్రటరీ గా ధారవేణి ప్రశాంత్ యాదవ్, కోశాధికారిగా సకినాల వెంకటేష్ యాదవ్,సోషల్ మీడియా ఇన్చార్జిలుగా ఆకారపు పూర్ణ చందర్, మండల సాయి ఈశ్వర్ యాదవ్,కార్యవర్గ సభ్యులుగా నరేష్ గౌడ్,ముక్కెర రాజేష్,నాగరాజు, మధుకర్,రాజేష్,సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడికి ఘన సన్మానం

- **ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**




**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలిసిన జిల్లెల ఆదిత్య రెడ్డి . సోమవారం నూతనంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను నియామకం అయినందున వారిని రాష్ట్ర ఏఐపిసి కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఆదిత్య రెడ్డి మహేష్ గౌడ్ కి శాలువాతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

## నిత్యావసర సరుకులను అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్



**టీ మీడియా,సెప్టెంబర్ 9,గోదావరిఖని** :రామగుండం కార్పొరేషన్ నాలుగోవ డివిజన్ కృష్ణానగర్ కు చెందిన ఎనగందుల నారాయణ గత 30 సంవత్సరాల నుంచి ఎఫ్సీఐ క్రాస్ రోడ్డు అడ్డాలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆటో నడుపుతూనే కుటుంబాన్ని పోషించే వాడని గత కొద్ది నెలల క్రితం ఎన్టీపీసీ ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లో కారు ఢీకొనడంతో నారాయణ కు త్రీవ గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పటల్ కు తీసుకవేళ్ళగా కారు ప్రమాదంలో గాయపడిన నారాయణ కాలు తొలిగించాలని వైద్యులు నారాయణ కుటుంబం కు సూచించగా కాలు పూర్తిగా తొలగించడం జరిగిందని.8 నెలల నుండి మంచనికే పరిమితము కాగా రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఆటో నడుపుకుంటే నే కడుపు నిండే పరిస్థితి కుటుంబం తినడానికి కూడా కష్టంగా మారిందని ఎనగందుల నారాయణ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ ద్వారా తన కుటుంబ పరిస్థితి తెలుపగా సోమవారం నారాయణ కుటుంబానికి 25 కిలో బియ్యం,నిత్యవసర సరుకులు ఆటో యూనియన్ నాయకులు ఎల్లే శ్రీనివాస్ ద్వారా అందజేసినట్లు బాధితుడు తెలిపారు.ఈ సందర్భంగా ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు ఆటో యూనియన్ నాయకులు ఎల్లే శ్రీనివాస్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలం నుండి ఇప్పటివరకు ఆటో డ్రైవర్లు ఏ రకమైన సహాయం కోరిన కాదు లేదు అనకుండా తన వంతు సహకారం సహాయం అందిస్తున్న సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు,ఫౌండేషన్ కు అండగా ఉంటున్నా సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నారాయణ పరిస్థితి చాలా దారుణంగా ఉందని మరి కొంతమంది దాతలు కూడా ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరుతున్నానని అలాగే ఒక ఎలక్ట్రికల్ సైకిల్ ఇప్పియవలసిందిగా దాతలును కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజయ్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ 'నంది' పురస్కారానికి ఎంపికైన డా.ఓర్సు రాయలింగు



**టీ మీడియా,సెప్టెంబర్ 9,పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా,మంథని మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో తెలుగు ఉపన్యాసకులు,కవి,రచయిత డా.ఓర్సు రాయలింగు విద్యార్థులకు విద్య బోధనను బోధిస్తూ,అనేక సాహితీ సేవా రంగాలలో కృషి చేస్తున్నందుకుగాను 'కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్' మరియు 'తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల' సంయుక్త ఆధ్వర్యంలో 'జాతీయ నంది అవార్డు'కు ఎంపికైనట్లు ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తె లి పా రు . కా ళో జీ నారాయణరావు,గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భముగా 'తెలుగు భాషా దినోత్సవాన్ని' పురస్కరించుకొని సెప్టెంబర్ 15 తారీఖున విజయవాడలో బాలోత్సవ్ భవన్లో ఈ నంది పురస్కారాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు.కవిరాజు,కవిమిత్ర డా.ఓర్సు రాయలింగుకు తెలుగు భాషా,సాహిత్య సేవా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు జాతీయ స్థాయిలో 'నంది' పురస్కారానికి ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్,తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల ప్రతినిధులు,ఇతర సాహిత్యాకారులకు అభినందనలు తెలిపారు.ఇంకా సాహిత్య పరిశోధనలోనూ,సృజనాత్మక రచనలోను మరింత సేవలు చేసి సమాజాన్ని చైతన్యపర్చువల్సిందిగా ఆ సంస్థ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,కమిటీ సభ్యులు తెలిపారు.దానితోను సన్మాన పత్రంతో పాటు సాలువతో సత్కరించబోతున్నట్లు అవార్డు గ్రహీత డా.ఓర్సు రాయలింగుకు తెలిపారు.ఈ అవార్డు రావడంపట్ల కవి,రచయిత ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## బాలికల నిష్పతి పెరుగుదలకు కృషి చేద్దాం

- **ప్రాజెక్టు అధికారినీ లక్ష్మమ్మ**



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పానగల్ మండల కేంద్రంలో చైల్డ్ డెవలప్మెంట్ ఇంచార్జి ప్రాజెక్టు అధికారినీ లక్ష్మమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా గోవింద రావు, ఎంపీడిఓ హాజరయ్యారు.ఈ యొక్క కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఇంచార్జి కో ఆర్డినేటర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం ద్వారా బాలికలపై లైంగికంగా వేధింపులకు గురి చేసే వారికి 7 నుండి 20 సంవత్సరాల వరకు గరిష్టంగా జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలుపుతూ అదే విధంగా జిల్లాలో బాలికల నిష్పత్తి ఘనణీయంగా తగ్గుతుంది ఆడపిల్లలను కాపాడుకోవడంలో భాగంగా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని గర్భస్థ శిశువు నుండి 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిల కోసం నిరంతరాయంగా వారికి రక్షణగా చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని తెలపారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా బాలబాలికల హక్కుల కోసం అమలు చేస్తున్న పథకాలు పటిష్టమైన రక్షణ చట్టాలతో బాలల హక్కులను కాపాడుతూ వారి ఎదుగుదలకు ప్రోత్సాహం అందుతుందని అందుకు ప్రతి ఒక్కరు గర్వపడి మరింత ఉత్సాహంగా ఉన్నత లక్ష్యాలను ఛేదించే విధంగా ముందుకు సాగాలని అందుకు ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా అమ్మాయిలకు మంచి స్పర్శ చెడు స్పర్శ పై పూర్తి అవగాహన కలిగి ఉండేలా అవగహన కల్పించి ఇతరులచే ఏదైనా ప్రమాదం అని గ్రహిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమచారం ఇచ్చే విదంగా ప్రోత్సహించాలన్నారు. బాలల హక్కుల పరిర్షణకు బాల్యవివాహాల నియంత్రణ కొరకై కృషి చేయాలని హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలోషాహిన్ బేగం, ఆసియా బేగం, లక్మి నారాయణమ్మ అంగన్వాడి సూపర్వైజర్లు నరేందర్ ఐసీపీఎస్, జీవిత ఐసీపీఎస్ కేస్ వర్కర్ కేతేపల్లి పానగల్ సెక్టర్లకు చెందిన అంగన్వాడి టీచర్, అంగన్వాడి హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పత్రం అందజేసిన యాజమాన్యం



**టీ మీడియా,సెప్టెంబర్9, గోదావరిఖని ప్రతినిధి:** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు పూర్తిచేసుకుని 8 నెలల తరువాత యాజమాన్యం సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రెండు సంవత్సరాల కాల పరిమితి తో సింగరేణి కాలరీస్ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావు తో పాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు, సింగరేణి సి అండ్ ఎండి బలరాం గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం ఇవ్వడంతో బాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై.వి. రావు, ఎల్ ప్రకాష్,కే. స్వామి, రాజారత్నం, తో పాటు 11 ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ తో పాటు బ్రాంచ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'బోజన సదుపాయం' ప్రారంభించిన జిఎం



**టీ మీడియా, సెప్టెంబర్ 9, గోదావరిఖని ప్రతినిధి :** ఆర్.జి-1 జి. డి. కె, ఓసిపి-5,సింగరేణి లో మొట్టమొదటిసారిగా సింగరేణి కార్మికులకు భోజన సదుపాయమును ఆర్.జీ-1,జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం కార్మికుల సంక్షేమం, గనులలో కార్మికుల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఇందులో భాగంగా గతంలో జీడీకే ఓసిపి- 5, ఉద్యోగుల కోసం ప్రస్తుతం ఉన్నటువంటి పాత క్యాంటీన్ ఆధునికరించి, రూ.13 లక్షల వ్యయంతో క్యాంటీన్లో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కార్మికులు యూనియన్ విజ్ఞప్తి మేరకు క్యాంటీన్ లో మొట్టమొదటిసారిగా భోజన సదుపాయంను ప్రారంభించడం జరిగిందని జిఎం తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ఉద్యోగులకు అవసరమైన వసతులను సదుపాయాలను కల్పించుటకు కంపెనీ ముందు ఉంటుందని పేర్కొన్నారు. భోజన సదుపాయంలో సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అనంతరం క్యాంటీన్లో భోజన సదుపాయం కల్పించిన జిఎంకు జీడీకే ఓసీపీ-5 ఉద్యోగులు యూనియన్ నాయకులు జిఎం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, పి ఓ చంద్రశేఖర్, సీఎం ఓ ఏ ఐ శ్రీనివాస్, ఎస్ ఓ ఎం రమేష్ బాబు, ఇట్ కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, మదన మహేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో వాగులు జలాశయాలు

- **జిల్లా కలెక్టర్ కి అఖిలపక్ష ఐక్యవేదిక వినతి**



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో లేఔట్లు, బిల్డింగ్ అనుమతులలో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ చేయాలని, అలాగే ప్రధాన జలాశయాల వాగులు కబ్జాకు గురయ్యాయి వాటిని సంరక్షించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి అఖిలపక్ష ఐక్యవేదిక వినతి. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, రాజనగరం రోడ్డులో ఉన్న ఒక అనుమతి పై %అశీ% 010 368/బీపీ/డిటీసిపీ/3063/100 30/2023 గతంలో కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే, వాటిని క్యాన్సల్ చేయడం జరిగింది మళ్లి దానిని కొందరు అవినీతిపరులు 013291/బీపీ /డిటీసిపీ/3067/0036/2023 నెంబర్ పై తక్కువకు అనుమతి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. అక్కడ మున్సిపాలిటీకి 28 లక్షల రావలసిన రాబడిని ఎనిమిది లక్షలు గా కుదించిన టౌన్ ప్లానర్ పై ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఒక్క టౌన్ ప్లానర్ వనపర్తిలో ఐదు కోట్ల వరకు మున్సిపాలిటీ కి నష్టం చేకూరుస్తే మిగతా టౌన్ ప్లానర్లు ఎంత నష్టం చేసి ఉంటారు ఒక్కసారి ఆలోచించండి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ప్లానర్లపై ఎంక్వయిరీ చేసి ప్రభుత్వపరంగా విజిలెన్స్ కమిటీ నేతృత్వం లో విచారం చేయాలని, అలాగేవనపర్తి తాళ్ళచెరువు, నల్లచెరువు, మరికొంటే చెరువుల వాగులు కబ్జాకు గురి అయ్యాయి వాటిని వాటి పరిమాణాలు గుర్తించి వాటి సైదులు సరి చేయవలసిందిగా అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అలాంటి టౌన్ ప్లానర్ల లైసెన్స్ రద్దు చేయాలని కోరుతున్నాము.అలాగే తాళ్ళచెరువుపై ఉన్న వాగును కొద్దిమంది కబ్జా చేశారని బఫర్ జోన్ లో ఉన్న స్థలంలో కాంపౌండ్ వాల్ కట్టారని దానికి కొందరు అధికారులు సర్టిఫికెట్ ఇచ్చి వారికి మేలు చేయాలని చూశారని దానిపై విచారణ చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్సీ రాష్ట్ర నాయకులు గంధం సుమన్, బీసీ నాయకులు గౌను కాడి యాదయ్య, బి ఆర్ ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగం కల్పించాలి

- **ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డికి వినతి**



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :** శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణంలో గత 1980-81 సం"లో శ్రీశైలం బ్యాక్ వాటర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు మహబూబ్నగర్ జిల్లాలో 67 గ్రామాలు పూర్తిగా నీటిలో మునిగినాయి.జీఓ-98 ప్రకారం కుటుంబంలో ఇంటికి ఒకరికి కల్పించమని కోరుతూ గత 2014 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీఎస్సీ కమిటీ వేసి 2000 లిస్టు తయారు చేయించారు. ఆ తయారుచేసిన 2000 లిస్ట్ నుండి 2014 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ క్కరికికూడా ఒక ఉద్యోగంనిర్వాసితులకుఇవ్వలేదు.చిన్నారెడ్డి స్పందిస్తూ ప్రభుత్వంతో మాట్లాడి మీకు తొందరగా న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం ముంపు బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**టీ మీడియా, సెప్టెంబర్ 9, గోదావరిఖని ప్రతినిధి:** ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని సోమవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి రామన్, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ ఐ శంకర్రావు, సీనియర్ అకౌంటెంట్ రాజకుమార్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా పోలీసు సేవలు

- **జిల్లా ఎస్పి రావుల గిరిధర్**



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి. రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 08 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి రావుల గిరిధర్ తెలియజేశారు. ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

## ఉపాధ్యాయుడు సమాజ మార్గదర్శి



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :** ఉపాధ్యాయుడు సమాజంలో ఉన్నతమైన విలువలను నేర్పే మార్గదర్శి అని వనపర్తి జిల్లా రంగస్థల కళాకారుల సంఘం నాయకులు ఉమామహేశ్ సర్వారెడ్డి అన్నారు. రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను సోమవారం పెబ్బేరులో జిల్లా కళాకారుల సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని తమ జీవిత కాలంలో ఎంతో మందిని తీర్చి దిద్ది జ్ఞానవంతులుగా చేస్తారని అలా ఉత్తమ సేవలందించిన వారికి మంచి గుర్తింపుతోపాటు అవార్డులు లభిస్తాయని అన్నారు.శంకర్ గౌడ్ విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడమే కాక వారిలో నైతిక విలువలను పెంపొందించే దిశలో కృషి చేశారని కొనియాడారు. కళాకారులు శంకర్ గౌడ్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో పెద్దికోట్ల వెంకటేశ్వర్లు, విజయ్, ఈశ్వర్ రెడ్డి, విష్ణు, శివరాం,వెంకటేశ్వర్లు,బండారు శ్రీనివాస్ బైరోజు చంద్ర శేఖర్,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు



**టీ మీడియా సెప్టెంబర్ 9 సంగారెడ్డి** పట్టణంలో భారతీయ జనతా పార్టీగోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కొత్త బస్టాండ్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బసవపురం లక్ష్మీ నరసయ్య విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని సభ్యత్వం కోసం 8800 0024 మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరడం జరిగింది. అనంతరం బైపాస్ లోని రెవెన్యూ కాలనీ వెనుక వైపు గల గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరద ద్వారా నీట మునిగిన ఇండ్లను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి అదిరి రవీందర్ ఎడ్ల రమేష్ మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ విజయపాల్ రెడ్డి రాజేశ్వరరావు దేశ్పాండే జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి మాణిక్రావ్ రాజశేఖర్ రెడ్డి కౌన్సిలర్లు మందులా నాగరాజ్ కసినివాసు జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్ జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ అసెంబ్లీ కన్వీనర్లు విష్ణువర్ధన్ రెడ్డి శేఖర్ శ్రీనివాస్ రెడ్డి పాపన్న శ్రీనివాస్ శివంగుల నాగరాజ్ నర్సారెడ్డి హనుమంత్ రెడ్డి లింగం నరేన్ దేశ్పాండే ప్రవీణ్ లవన్ సాయి రెడ్డి మీనా గౌడ్ తేజస్విని లక్ష్మి ఇర్ల రాజు వినోద్ రవిశంకర్ అజయ్ కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు.


## ఎయిడ్స్ పై యువతీ యువకులకు అవగాహన



**టీ మీడియా, సెప్టెంబర్ 9 ,పెద్ద దోర్నాల :** దోర్నాల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ మేనేజర్ కటికల విజయకుమారి. ఎయిడ్స్ నియంత్రణ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కందుల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని. విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ గురించి వివరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్. ఎస్ సావిత్రి. మాట్లాడుతూ యువతీయువకులు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కలిగిఉండాలని అలాగే తమ మిత్రులకు, కుంటుంబ సభ్యులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగించాలి అని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యక్తుల పట్ల వివక్షచూపకూడదని వారి పట్ల ప్రేమ,అబిమానాలు కలిగి ఉండాలని తెలియజేశారు.హెచ్ఐవి ఎయిడ్స్ కి చికిత్స ఉన్నదని దీనిపై అనుమానాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలు చేయించుకోవచ్చు అని తెలిపారు. అలాగే హెచ్ఐవిర ఉన్న వ్యక్తులు ఎటువంటి బయం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత మందులు తీసుకోవాలని తెలిపారు .యువత ఆరోగ్యంగా జీవిస్తూ , జీవన నైపుణ్యాలు కలిగి హెచ్ఐవ్వి ఎయిడ్స్ , మారక ద్రవ్యాలకు, సుఖ వ్యాదులకి దూరంగా ఉండి తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్. కే .విజయ్ కుమారి. డిగ్రీ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు. సావిత్రి. వాయిస్ ప్రిన్సిపాల్. అక్రమ్. ఇంచార్జి ప్రిన్సిపాల్ విజయబాబు. ఓర్వ రేణుకా దేవి. రాణి. భవాని. అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరగా పూర్తిచేయండి..

- సీఎం కి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక లేఖ



**టీ మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :**
సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టెర్మినల్స్ కోసం రోడ్డు విస్తరణ పనులకు సహకారం అందించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి మోదీ వస్తారని.. వీలైనంత త్వరగా రోడ్లను పూర్తిచేయాలంటూ కిషన్‌రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. గత దశాబ్ద కాలంగా రైల్వే రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, ట్రాక్‌ల నాలుగు రెట్లు, విద్యుదీకరణ, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి శరవేగంగా సాగుతున్నాయన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ దృష్ట్యా, నగర శివార్లలోని చెర్లపల్లి వద్ద రూ.415 కోట్ల పెట్టుబడితో కొత్త రైల్వే టెర్మినల్ నిర్మిస్తున్నారు. ప్యాసింజర్, గూడ్స్ రైళ్లకు సేవలందించే ఈ టెర్మినల్ ముగింపు దశకు చేరుకుందని లేఖలో తెలిపారు. ట్రాక్‌లు, స్టేషన్ భవనాలు, ప్రయాణీకుల సౌకర్యాలు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు దాదాపుగా ఖరారయ్యాయని తెలిపారు. టెర్మినల్ పూర్తయిన తర్వాత, దానిని ప్రజలకు అంకితం చేసేందుకు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇక్కడకు వస్తారని.. కిషన్ రెడ్డి వివరించారు. ఈ కీలకమైన టెర్మినల్‌కు సాఫీగా చేరుకోవడానికి, %ఖీజ×% గోడౌన్ వైపు నుంచి 100 అడుగుల రహదారిని నిర్మించాలని కిషన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. అదనంగా, ఉత్తరం వైపు (భారత్ నగర్) 80 అడుగుల రహదారి, మహాలక్ష్మి నగర్ వైపు మరో 80 అడుగుల రహదారి అవసరమని తెలిపారు. పారిశ్రామిక షెడ్ల ముందు ఉన్న రోడ్డును కూడా 80 అడుగులకు విస్తరించాలని కోరారు. సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయడం ద్వారా ఈ పనులు వేగవంతం చేసేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతున్నానని తెలిపారు. అంతేకాకుండా, దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రమాణాలకు రూ.715 కోట్లతో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తి చేసి, ప్రజలకు ఆధునిక, విమానాశ్రయం వంటి సౌకర్యాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అయితే స్టేషన్‌కు వెళ్లే రహదారులు చాలా ఇరుకుగా ఉన్నాయని.. రతిఫైల్ బస్ స్టేషన్, ఆల్ఫా హెటల్ మధ్య ఉన్న రహదారి ముఖ్యంగా రద్దీ సమయాల్లో మరింత రద్దీగా ఉంటుందని తెలిపారు. దీంతో ప్రయాణికులకు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. స్టేషన్ ఆధునీకరణకు అనుగుణంగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయడం చాలా కీలకమని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడంలో సకాలంలో చొరవ తీసుకోవాలని కోరారు. "మీ చురుకైన సహకారం తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను సాకారం చేస్తుంది".. అంటూ కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# సేఫ్టీని పట్టించుకోవడంలో సవతితల్లి ప్రేమ

- వర్షాన్ని లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికులు




**టీ మీడియా, సెప్టెంబర్ 9, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణపూర్ ఏరియా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు సివిల్ కార్మికులు సోమవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధికారుల,కార్మికుల కాలనీలను నిత్యం పారిశుద్ధ్య పనులను చేస్తూ అధికారుల,కార్మికుల కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కానీ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడటంలో,కార్మికులకు సేఫ్టీ కల్పించడంలో సివిల్ అధికారులు మాత్రం సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. అంతేకాకుండా కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చి సింగరేణి ఏరియా ఆసుపత్రికి వెళితే,కనీసం పట్టించుకుని చిన్న గోలిమందు ఇచ్చే పరిస్థితిలు కూడా లేవు. ఇలాంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొని పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సేఫ్టీ విషయంలో కూడా సివిల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కార్మికులు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సేఫ్టీ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు.

## శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల

- భయంతో క్లాసులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



**టీ మీడియా, సెప్టెంబర్ 9, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం లోని దగడపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ భవనం శిథిలావస్థకు చేరింది. ఈ పాఠశాల లో 120 మంది విద్యార్థులు విద్య ను అభ్యశిస్తున్నారు. ఈ గదుల లో విద్యార్థులకు విద్యను బోధించడానికి ఉపాధ్యాయులు సైతం ఆందోళన చెందుతున్నారు. పలు మార్లు విద్యార్థులకు ఉపాధ్యాయులు క్లాసులు బోధిస్తుండగా పెచ్చులు వుడి పడ్డాయి. క్లాసులు నిర్వహిస్తుండగా స్లాబ్ పెచ్చులు వుడి మీద పడతాయేమో అనే భయంతో భయ పడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు చెట్ల కిందనే విద్యను బోధిస్తున్నారు. వర్షం పడినప్పుడు మాత్రం భయపడుతూ కాలం గడుపుతున్నారు. ఈ పాఠశాలకు ఎస్ వి కే స్వచ్ఛంద సంస్థ వారు 10 లక్షల విలువ చేసే సైన్స్ పరికరాలు అందించినప్పటికీ వాటి ని విద్యార్థులు సరిగ్గా వినియోగించు కో లేక పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలకు నూతన బిల్డింగ్ కు నిధులు కేటాయించి నాలుగు సంవత్సరాలు అయినా పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారు. మొత్తం ఎనిమిది గదుల నిర్మాణాలు ప్రారంభించినప్పటికీ నాలుగు గదులు పూర్తి చేసి, నాలుగు గదులు నిర్మాణాలు మధ్యలో వదిలేశారు. గత నాలుగు నెలల నుంచి ఎలాంటి పనులు చేయడం లేదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రానికి వంట సామాగ్రి ని అందజేత



**టీ మీడియా ,సెప్టెంబర్ 9, చిన్నంబావి:**
చిన్నంబావి మండల కేంద్రం లోని అంగన్వాడి కేంద్రంలో వంట సామాగ్రి లేక ఇబ్బంది పడుతున్న విషయం అంగన్వాడి టీచర్ మంజుల, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, కు విషయం తెలపగా వెంటనే స్పందించిన మాజీ సర్పంచ్, వంట సామాగ్రిని తెప్పించి అంగన్వాడి టీచర్ కు సామాగ్రిని అందజేశారు. అలాగే మండల కేంద్రంలోని రత్నగిరి కాలనీలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పెడుతున్న విషయం మాజీ సర్పంచ్ కు తెలియజేయగా, వెంటనే చొరవ తీసుకొని తన సొంత డబ్బులతో విధి లైట్లను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, తో పాటు మాజీ ఉపసర్పంచ్ మునిస్వామి, తదితరులు, వున్నారు.

## విఘ్నేశ్వరునికి పూజలు



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వార్డ్ గణేష్ నగర్ నందు ప్రతిష్టించిన విఘ్నేశ్వర స్వామినీ దర్శించుకుని పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నందిమళ్ల. అశోక్ మాట్లాడుతూ ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఉండేవిధంగా ఆశీర్వదించాలని స్వామిని ప్రార్థించారు. ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులను కోరారు.

## ఆలయానికి రూ. 10.50 లక్షల ట్రాక్టర్ విరాళం




**టీ మీడియా, సెప్టెంబర్ 9, మహానంది:**
మహానంది దేవస్థానానికి రూ.10.50 లక్షల విలువచేసే ట్రాక్టర్, ట్రాలీని ఎస్బిఐ బ్యాంకు అధికారులు విరాళంగా అందజేసినట్లు ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్బిఐ చీఫ్ జిఎం రాజేష్ కుమార్ పటేల్ చేతుల మీదుగా, కర్నూల్లో అందుకున్నట్టు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్బిఐ ఉన్నతాధికారులు సంజయ్ కుమార్, జనరల్ మేనేజర్, అమరావతి సర్కిల్, దినేష్ గులాటి, డిప్యూటీ జనరల్ మేనేజర్ అడ్మినిస్ట్రేటివ్ కర్నూలు సూర్య ప్రకాష్, రాఘవ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన విద్యార్థి

**టీ మీడియా సెప్టెంబర్ 09 చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధి లోని మండల కేంద్రంలో ప్రవేట్ స్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో, విద్యా రంగం లో ప్రతిభ కనబరుస్తున్న వివేకానంద స్కూల్ విద్యార్థులు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్స్ మాట్లాడుతూ హన్మకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 14,15 తేదీల్లో జరిగే అంతర్ జిల్లా రాష్ట్ర స్థాయి టోర్నమెంట్,కు ఉమ్మడి మహబూబ్ నగర్, జిల్లా జట్టును ఆదివారం నాడు జడ్చర్ల మండలం కొడంగల్ జడ్.పి.హెచ్.ఎస్ మైదానం లో ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో చిన్నంబావి మండలానికి చెందిన వివేకానంద హై స్కూల్ విద్యార్థి ఇర్ఫాన్ అలీ, ఎంపిక అయినట్లు బోర్డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, వారు పి ఈ టి ఉమా శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ టీ.లింగస్వామి, తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద స్కూల్ , ఉపాధ్యాయ బృందం, ఆ క్రీడ కారుడినీ శాలువాతో సన్మానించి అభినందించారు.

## విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదు

- మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి..



**టీ మీడియా, సెప్టెంబర్ 9, మహానంది:**
రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిత్ర పురుగులు శత్రువు పురుగుల నిష్పత్తిని పరిశీలించిన తర్వాతనే, రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదని,పంటలో మిత్ర పురుగుల ఉనికిని గమనించాలని, అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందులు పిచికారి చేయాలని అన్నారు. వరి పంటలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులను, పిచికారి చేస్తే సుడిదోమ ఉధృతి ఎక్కువ అవుతుందని తెలియజేశారు. అధికముగా నత్రజని ఎరువులు వాడటం వలన కూడా సుడిదోమ తీవ్రత పెరుగుతుందన్నారు. పాము పొడ తెగులు నివారణకు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు హెక్సాకోనజోల్ లేదా రెండు మిల్లీలీటర్లు వాలిడా మైసిన్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రోపికోనజోల్ లేదా ఒక మిల్లి లీటర్ అజాక్సిస్ట్రోబిన్ తెగులు మందును పిచికారి చేయాలన్నారు. వరి పంటలో ఆకు ముడత, కాండము తోలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును, రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా క్లోరాంత్రినిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు, ఒక లీటర్ నీటికి లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు, ఎకరాకు 8 కిలోలు చేసుకోవాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ముందు జాగ్రత్తగా సుడోమోనాస్ ఫ్లోరోసెన్స్ అనే జీవ శిలీంద్ర నాశిని ని పిచికారి చేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**టీ మీడియా, సెప్టెంబర్9, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడులు సోమవారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని అధికారుల ఆంక్షల నడుమ, మండపాలు ఏర్పాటు చేసుకుని, విగ్రహాలను కొలువుదిర్చుకున్నారు. మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకులను, మేళా తాళాలు డప్పు వాయిద్యాలు మధ్య, చిన్నారులు, యువకులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ, గ్రామ పూరవిధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ఏఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు పాశం శ్రీనివాసులు,టిడిపి నాయకులు గంగవరం ఉమా మహేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, టిడిపి కార్యకర్తలు ఇర్ఫాన్, మునాఫ్,హామద్, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

**లడ్డూలవేలం పాట**
విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ప్రసాదం అంటే భక్తులకు పరమ పవిత్రం. ఆ లడ్డూ తింటే వినాయకుడి కరుణ కటాక్షాలు లభిస్తాయని నమ్మకం. అందుకే నవరాత్రులపాటు పూజలందుకున్న గణేశుడి చేతిలో ని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ, శ్రీ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించగా, రూ.53,000 వేలు గాలి. సుదర్శన్ రెడ్డి, సుజాత దంపతులు సినిమా హాల్ సెంటర్ వద్ద రూ.11,000 వేలు నన్నూరి చిన్న సంజీవ దక్కించుకున్నారు. అనంతరం వినాయక ప్రతిమలను పురవీధుల గుండా ఊరేగించి, నిమజ్జనం చేశారు.

## న్యాయవాదులతో ఎమ్మెల్యే సమావేశం



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :**
వనపర్తి కోర్టు న్యాయవాదులతో సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన గణపతికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వివిధ సమస్యలపై బార్ అసోసియేషన్ మందిరంలో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన పలు అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఎవరో ఇలా గుర్తించండి



హైదరాబాద్ లోని జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలం అప్పగించడం శుభపరిణామం. ధన్యవాదములు. అర్హులకు ఇస్తాము అనడం సంతోషం.

జర్నలిస్ట్ ఎవరు..? ముసుగుదారుడు ఎవరు..!? అన్నది ఎలా గుర్తించాలి అనేది ఏంటో తెలుసుకుందాం.

**ఇలా గుర్తించండి**

- అక్రిడేషన్ కార్డు కావాలి. అంటే యాజమాన్యం ప్రతిపాదన ఎత్తి వేయాలి.
- 2021 కేంద్ర ప్రభుత్వం గైడ్ లైన్ లకు అనుగుణంగా ఉన్న డిజిటల్ మీడియా, 2024 ఆర్ఎన్ఐ నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు రాష్ట్ర /జిల్లా సమాచార శాఖల వద్ద నమోదుకు ఆదేశాలు ఇవ్వాలి. అది కూడ ప్రత్యేక ఫార్మేట్ లో ఆన్లైన్ లో ఎవరైనా చూసే విధంగా ఉండాలి.
- జీఎస్టి లైసెన్సు, లేబర్ లైసెన్సు కంపల్సరీ చేయాలి.
- ప్రింట్ కి అనుమతులు పొంది పిడిఎఫ్ లు మాత్రమే తీస్తున్న వారిని జాబితా నుండి తొలగించి వారి అనుమతి రద్దుకు కేంద్రంకు రాయాలి.
- కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేని డిజిటల్ మీడియా వారు ఛానల్ /మీడియా అని పేరు పెట్టుకొంటే అదే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొవాడానికి స్థానిక పోలీస్ కి ఆదేశాలు ఇవ్వాలి.
- నిబంధనలుకు విరుద్ధంగా మీడియా పేరుతో నడిపే..వారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయినా చర్యలు తీసుకోవాలి.

**జర్నలిస్ట్ ల గుర్తింపు కోసం...,**

- కనీసం ఏడాది పాటు డిజిటల్ /ప్రింట్ /ఎలక్ట్రానిక్ లో పని చేసిన వారు. అది కూడా( జీ ఎస్టీ లైసెన్సు ఉన్న మీడియా సంస్థలో)వారు రాసిన వార్తలు క్లిప్పింగ్ లు /చేసిన వార్తల వీడియోలు..వాయిస్ తో ఉన్నవి. ఫోటో /వీడియో గ్రాఫర్ లు అయితే తీసిన ఫోటోలు /వీడియోలు కొన్ని.. డెస్క్ జర్నలిస్ట్ లు అయితే...వాళ్ళు ఎడిట్ చేసిన పేజీ లు, ఇతరత్రా గుర్తింపులు (డ్యూటీ ఫోటోలు ), ఏడాదిలో పొందిన ఎన్నికలు /విఐపి అధికార కార్యక్రమంలో పొందిన పాస్ లు /స్థానిక తహసీల్దార్ /స్టేషన్ నుండి ఇతను జర్నలిస్ట్ గా ఫలాన మీడియా నుండి పని చేశారు అన్న ధ్రువీకరణ పొందాలి.

**సంక్షేమం విషయంలో...,**

- ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డు లు,బస్ పాస్ లు లాంటివి. జర్నలిస్ట్ ల కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న /రిటైర్ అయ్యి పింఛన్ పొందుతున్న వారిని అనర్హులు చేయాలి. వారికి జర్నలిస్ట్ గా ప్రభుత్వ గుర్తింపు మాత్రమే ఇవ్వాలి. ఏ మీడియాలో లేకపోయినా సంఘం, నాయకులుగా చలామణి అయ్యే వారికి గుర్తింపు ఇవ్వవద్దు.

**సూచనలు:**
పైవి అన్ని చేయాలి అంటే సమాచార పౌర సంబంధ శాఖలు అన్ని స్థాయిల్లో పటిష్టం చేయాలి.
**నోట్ :** ఇవి ప్రభుత్వంకు సూచనలు మాత్రమే, డిమాండ్ లు కావు. గమనించగలరు.

**శనగపాటి మురళీ కృష్ణ**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**టి మీడియా కుటుంబం**
**8919710365**

## 'జనగామ' సందర్శించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, సెప్టెంబర్ 9, గోదావరిఖని ప్రతినిధి:**
రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామ గ్రామంలో సోమవారం రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించారు. వర్షాకాలం వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మంచినీటి సదుపాయం కనీస సదుపాయాల గురించితెలుసుకున్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్పొరేషన్ తరపున శానిటేషన్ విధులను ఎప్పటికప్పుడు జరిగే విధంగా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్లో సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలన్నారు. గ్రామంలో పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు సమస్యలు ఉంటే ఎలాంటి సంకోచం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. జనగామ గ్రామాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి విరాళం



**టీ మీడియా, సెప్టెంబర్ 9, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్య అన్నదాన పథకానికి భక్తుడు విరాళం అందజేశారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జయరామ్ రూ.10,116 భక్తితో అందజేశారు. దాత నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేయగా, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి శేష వస్త్రంతో సత్కరించి, బాండును, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విష జ్వరాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

- గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :**
విజృంభిస్తున్న విష జ్వరాలపై విద్యార్థులు ,ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. ఇంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి చుట్టు ప్రక్కల నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాడిన కొబ్బరి బొండాలను దూరంగా పడేయాలని. కాచి చల్లార్చిన నీటిని తాగడంతో పాటు వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని. ఏ మాత్రం అలసట అనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి సూచించారు.

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన మాజీ మంత్రి



**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :**
జనుంపల్లి మాజీ సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి మాతృమూర్తి ప్రమిళమ్మ ఇటీవల మరణించారు. నిరంజన్ రెడ్డి జనుంపల్లెలో రాజవర్ధన్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నిరంజన్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేష్, మాజీ సర్పంచ్ వెంకటేష్, మధు, ఖాజ తదితరులు ఉన్నారు.



## తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా అమరిచింతకు చెందిన తాపీ మేస్త్రిగా పనిచేసిన తెలుగు బాబు గత సంవత్సరం గత సంవత్సరం ఈ లోకాన్ని వదిలారు. సోమవారం వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా అమరచింతలో తెలుగు బాబు సమాధిని ఏర్పాటు చేసి వారీ సతీమణి తెలుగు ఈశ్వరమ్మ, పెద్ద కుమారుడు ప్రముఖ కవి,రచయిత,సామాజిక సేవకులు తెలుగు తిరుమలేష్ ,వారి కుటుంబ సభ్యులు,వారి తండ్రి సమాధి దగ్గర పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెండవ కుమారుడు తెలుగు రమేష్ ,కుటుంబ సభ్యులు నాయకులు, స్నేహితులు,కవులు , రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు తదితరులు పాల్గొని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద కుమారుడు తెలుగు తిరుమలేష్ మాట్లాడుతూ మా నాన్న తాపీ మేస్త్రి గా ఉండి అందరితో సహృదయులుగా ఉండేవారు. మా నాన్న మాకు భౌతికంగా మా నుండి దూరమైనా ఆయన జ్ఞాపకాలు మమ్ము వీడలేదు అంటూ, వచ్చే సంవత్సరం నుండి నాన్న ప్రతి వర్ధంతికి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా దేవున్ని ప్రార్థిస్తూనాము అని వారు తెలియచేశారు.